## సమీక్ష

# 'కథానిక' కథ



**పో**రంకి దక్షిణామూర్తి భాషాసాహిత్యాలలో దిట్ట. తెలుగు కథానికపై మొట్టమొదటగా విశేషమైన పరిశోధన చేశారు. కథానిక శతజయంతి సంవత్సరం సందర్భంగా ఈ పుస్తకం పునర్ముద్రణ పొందడం సంతోషదాయకం. కథాముఖం, తెలుగు కథ-దాని కథ, కథానిక-స్వరూప నిరూపణ, స్వభావ పరిశీలన, కథానిక-సమాజం అనే అధ్యాయాలున్నాయి. పుస్తకం చివర మునిపల్లె రాజుగారి గ్రంథ సమీక్ష కూడా ఉంది. ఇతివృత్తం, ఎత్తుగడ, నడక, పట్టు, విడుపు, ముగింపు, సంఘటన, సంఘర్షణ, సన్నివేశం, వాతావరణం, శిల్పం మొదలైనవాటిని పోరంకి వారు వివరించిన తీరు అపూర్వం. తెలుగు కథలో తెలుగు సమాజ స్వరూపాల్ని విశ్లేషించి మన కథ ఎంత గొప్పదో వెల్లడించారు.

**కథానిక - స్వరూప స్వభావాలు**
రచన: పోరంకి దక్షిణామూర్తి
పేజీలు: 500; వెల: రూ.440/-
ప్రతులకు: నవోదయ బుక్ హౌస్, ఆర్య సమాజ మందిరం ఎదురు వీధి, కాచిగూడ చౌరస్తా, హైదరాబాద్-27.

– డి.ఎస్.శాస్త్రి

# అనుభవసారం

**వే**మూరి ఆంజనేయశర్మ ఆంధ్రదేశంలో హిందీ ప్రచారానికి కంకణం కట్టుకున్న వ్యక్తి. 'స్రవంతి' పేరుతో మాసపత్రికను కూడా నడిపారు. ఈ



పుస్తకంలో అస్తిత్వవాదంపై ఆయన రాసిన ఐదు వ్యాసాలున్నాయి. అబ్సర్డ్ నాటకాలపై విశ్లేషణలున్నాయి. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణతో కలిసి తాను సాగించిన ఉత్తరప్రదేశ్ యాత్రానుభవాల్ని వేమూరి వారు ఆసక్తికరంగా వివరించారు. ఆలిండియా రేడియో కవిసమ్మేళనం, కాశీరాజుగారింట్లో పండిత గోష్ఠి, గవర్నరు బంగళాలో బెజవాడ గోపాలరెడ్డి ఇచ్చిన పసందైన విందు విశేషాలు విశ్వనాథవారి గురించి ఒకటిరెండు కొత్త సంగతులు చెబుతాయి. చివర్లో ఆంజనేయ శర్మగారు అనువదించిన పదకొండు భారతీయ భాషల కథలు చేర్చారు.

**అస్తిత్వవాదం-అబ్సర్డ్ నాటకం-వ్యాసాలు-కొన్ని కథలు**
రచన: వేమూరి ఆంజనేయ శర్మ
పేజీలు: 186; వెల: రూ.90/-
ప్రతులకు: ప్రధాన పుస్తక కేంద్రాలు.

– రవి

# రామానుజుల జీవితం



**కొ**న్ని పుస్తకాలు చదివితే ప్రపంచాన్ని చదివినట్టు ఉంటుంది. విజ్ఞాన సర్వస్వమేమో అనిపిస్తుంది. రచయిత జీవితం, అపార అనుభవం, పాటిస్తున్న విలువలు, సంపాదించుకున్న విజ్ఞానం ఆ అక్షరాల వెనుక నిలబడి పాఠకుడితో మాట్లాడుతున్న భావన కలుగుతుంది. దాశరథి రంగాచార్య రచనల్ని చదివిన వారికి ఇలాంటి అనుభవం కొత్త కాకపోవచ్చు. ఆయన రచించిన 'శ్రీరామానుజ చరితామృతమ్' ఒక్క రామానుజుల జీవితాన్నే వివరించదు. ఆ శైలి ఒక ప్రవాహం. ఒకపక్క మూలకథ నిర్విఘ్నంగా సాగిపోతూనే ఉంటుంది. మరోపక్క ఉపకథల రూపంలో, జ్ఞాపకాల రూపంలో, అనుభవాల రూపంలో...ఆ ధార పాయలై పారుతుంది. అకస్మాత్తుగా ఎక్కడో ఓచోట మూలధారలో ముచ్చటగా ఒదిగిపోతుంది. రచయితకు ఆ ఒడుపు తెలుసు.

**శ్రీరామానుజ చరితామృతమ్;** రచన: దాశరథి రంగాచార్య
పేజీలు: 234; వెల: రూ.120/-; ప్రతులకు: ప్రగతి పబ్లిషర్స్, ప్లాట్-2, శ్రీ శంకర్ కాలనీ ఎల్.బి.నగర్, హైదరాబాద్.

–తిరుమల

# వికాస వ్యాసాలు



**అ**రుణావ్యాస్ ఆధ్యాత్మిక వ్యాసాల సంకలనం 'సత్యం శివం సుందరం'. రచయిత్రి ఈ పుస్తకంలో అలతి అలతి పదాలతో కృష్ణలీలల్ని కొనియాడారు. అర్ధనారీశ్వర తత్వాన్ని వర్ణించారు. సకలగుణాభిరాముడైన శ్రీరాముడి వ్యక్తిత్వాన్ని సోదాహరణంగా వివరించారు. శంకరాచార్యుల కృషిని కొనియాడారు. ఐన్‌స్టీన్ సిద్ధాంతాలతో శంకరుడి బోధనల్ని పోల్చి చెప్పారు. జగన్మాత స్వభావాన్ని వివరిస్తూ సైన్యంలో మహిళల పాత్రని ప్రస్తావించారు. ఆధునికతలోని సంప్రదాయాన్నీ సంప్రదాయంలోని ఆధునికతనీ చక్కగా సమన్వయపరిచారు. నేటి సమాజానికి అవసరమైన సాహిత్యమిది.

**సత్యం శివం సుందరం;** రచన: అరుణా వ్యాస్; పేజీలు: 80; వెల: రూ.30/-
ప్రతులకు: ఎమెస్కో బుక్స్, సూర్యారావు పేట, విజయవాడ.

– గోపీచందన

## బుక్ షెల్ఫ్

**లేపాక్షి**
రచన: కొండూరు వీరరాఘవాచార్యులు
పేజీలు: 130; వెల: రూ.100/-
ప్రతులకు: ప్రధాన పుస్తక కేంద్రాలు.

**గీతాసారము**
సంకలనం: మల్లారపు దొరస్వామి నాయుడు
పేజీలు: 238; వెల: రూ.54/-
ప్రతులకు: సంకలనకర్త
27-1172, శ్రీనిలయం
పలమనేరు రోడ్డు, చిత్తూరు.

**మా ఊరి పాట**
సేకరణ: పి.అంజలీదేవి
పేజీలు: 124; వెల: రూ.99/-
ప్రతులకు: శ్రీ లక్ష్మీ లాడ్జి
3-5-947/13/102, నారాయణగూడ
వెంకటేశ్ థియేటర్ ఎదురుగా
హైదరాబాద్.

**స్పాట్ సిగ్నేచర్స్**
(తెలుగు ఉపన్యాసకుల కవిత్వం)
సంపాదకులు: నాళేశ్వరం శంకరం
పేజీలు: 55; వెల: రూ.30/-
ప్రతులకు: సంపాదకులు
16-11-774/1, శారదా అపార్టుమెంట్
ముసారాంబాగ్, హైదరాబాద్.

**మెరుగు పూలు**
రచన: మెరుగు రాధాకృష్ణమూర్తి
పేజీలు: 152; వెల: రూ.75/-
ప్రతులకు: ప్రధాన పుస్తక కేంద్రాలు.

**శిశు సంరక్షణ**
రచన: డా. కర్రా రమేష్‌రెడ్డి
పేజీలు: 162; వెల: రూ.80/-
ప్రతులకు: విశాలాంధ్ర పుస్తక కేంద్రాలు.

**చెవి-ముక్కు-గొంతు**
(వ్యాధులు- బాధలు)
రచన: టి.వి.కృష్ణారావు, ఎమ్.విజయకుమార్
పేజీలు: 116; వెల: రూ.100/-
ప్రతులకు: విశాలాంధ్ర పుస్తక కేంద్రాలు.

**శ్రీ వీరయ్య నాయకుని చరిత్ర**
(తిమ్మమ్మ మర్రిమాను కథ)
రచన: ఎస్.ఎస్.గిరిధర ప్రసాద్ రాయ్
పేజీలు: 110; వెల: రూ.75/-
ప్రతులకు: అను బుక్‌సెంటర్
డీయీవో ఆఫీసు దగ్గర, 14-10
కమలానగర్, అనంతపురం.

**మీడియా నాడి**
(పత్రికలపై పరిశీలనా నేత్రం)
రచన: నాగసూరి వేణుగోపాల్
పేజీలు: 241; వెల: రూ.150/-
ప్రతులకు: ఎన్.కె.పబ్లికేషన్స్
24-8-1, సమీరా రెసిడెన్సీ
విజయనగరం.

ఆంధ్రభూమి

# తెలంగాణ స్థితిగతులపై నరసింహ "నాదం"

సమీక్ష

రానున్న కాలంలో విజ్ఞాన సమాజానికీ ఆధిక్యత లభిస్తుందని భావించే వారిలో సీనియర్ పాత్రికేయులు ఉప్పల నరసింహం ఒకరు. ఇదే ధోరణితో గతంలో ఆయన పలు వ్యాసాలు రచించారు.
గతంలో తెలంగాణ మాండలికంలోనూ కొన్ని మంచి కథలు రాశారు. (అందులో ఒక కథ కథాసాగర్ సంకలనంలో ప్రచురణ పొందింది). గత కొద్ది సంవత్సరాలుగా సమకాలీన తెలంగాణ అంశాల్ని గురించి కూడా నరసింహం విరివిగా వ్యాసాలు రాస్తున్నారు. ఇట్లా రచించిన వ్యాసాల సంకలనం 'నాదం' అనే పేరుతో ఇటీవలే వెలువడింది. ఇందులోని వ్యాసాలన్నీ అయితే సమీప గతానికి లేదా సమకాలానికి సంబంధించినవి. 1969నాటి ప్రత్యేక తెలంగాణ ఉద్యమ స్మృతులు రచయితలో ఇంకా పదిలంగానే ఉన్నాయి. బహుశా నాటి జ్ఞాపకాల పరంపరలో భాగంగానే ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను గురించిన భావాలు నరసింహంలో బలపడి ఉండవచ్చు. "నాదం"లోని వ్యాసాలు ఇందుకు సాక్ష్యం పలుకుతాయి.

అనుభవమున్న పత్రికా రచయితలు ఎంతటి క్లిష్టమైన విషయాన్ని అయినా స్పష్టంగా వివరించగలుగుతారు. ఈ స్పష్టత చదివించే గుణాన్ని పెంచుతుంది. ఉప్పల నరసింహం అనుభ




**నాదం**
-ఉప్పల నరసింహం:
వెల: రూ.150/-,
ప్రతులకు: నవచేతన, దిశ: మరియు
ఇతర ప్రధాన పుస్తక కేంద్రాలు

మమున్న పాత్రికేయులు. అందువల్ల "నాదం"లోని వ్యాసాలన్నీ బాగా చదివి స్తాయి. ఎక్కడో ఒకచోట "థేమ్స్ నది నాగరికతతో కోస్తా ఆంధ్ర రాయలసీమ విలసిల్లితే నైలునదీ నాగరికతతో తెలంగాణ ప్రపంచపటంలోకి ఎక్కింది. (పుట 121) వంటి వాక్యాలు మాత్రం అన్వయ కాఠిన్యంతో ఇబ్బంది పెడతాయి. "ఫ్లాష్ బ్యాక్" అనే వ్యాసం "నాదం"లో నాందీ గీతం. రచయిత ఈ వ్యాసంలో ఆనాటి- ఈనాటి తెలంగాణ ఉద్యమపు తీరుతెన్నుల్ని తన స్వీయానుభవాలతో ఆవిష్కరించారు. ఏదో ఒక స్థాయిలో నిరంతరం ఇది కొనసాగుతూ వచ్చిందని ఆయన ఈ వ్యాసంలో స్పష్టంచేశారు. 'ఆదర్శ భావాలతో అంకితభావంతో నిస్వార్థంగా దశాబ్దాలపాటు తెలంగాణకోసం పాటుపడుతున్న వారిని చూసి కొత్తతరం ఎంతో నేర్చుకోవలసి ఉందనిపిస్తుందన్న' నరసింహం అనుభవ పరిశీలన- ఆలోచనా వ్యక్తమైనది.

"నాదం"లో కొన్ని సామాన్యమైన వ్యాసాలూ ఉన్నాయి. ఒకే అంశాన్ని గురించి వివరించే వ్యాసాల సంకలనంలో ఈ తరహా సామాన్య స్థాయి వ్యాసాలు కొన్ని అనివార్యంగానే చోటుచేసుకుంటాయి. "నాదం"లో కొన్ని విశిష్టమైన అంశాలూ ఉన్నాయి. కేశవరావుజాదవ్ వంటి విరామమెరుగక పరిశ్రమించే తెలంగాణ ఉద్యమకారుల్ని పరిచయంచేసిన తీరు బాగుంది.

"అమ్మ తెలంగాణ" రచయిత 19 సంవత్సరాల క్రితం రాసిన భావోద్వేగ పత్రం. ఆరోజుల్లో తెలంగాణ ఉద్యమం ఇప్పటి స్థాయిలో లేదు. "అమ్మ తెలంగాణ" నరసింహం శైలిలోని చిక్కదనానికి చిరునామా వంటిది. ఆయనలోని సృజనాత్మక రచయిత "అమ్మ తెలంగాణ"లో వ్యక్తమవుతున్నాడు. "తెలంగాణ సాంస్కృతిక సంపద ఏమైనట్టు"వ్యాసం ఆలోచనల్ని రేకెత్తిస్తుంది. దీన్ని మరింత ప్రామాణికంగా తీర్చిదిద్ది విస్తరిస్తే ఇదే ఒక చిన్న పుస్తకమవుతుంది. భవిష్యత్తులో ఉపయోగపడుతుంది. "గ్రామ అల్లిక- మన్నిక- మార్పు" వ్యాసం "నాదం"లో అత్యంత కీలకమైనది. తెలంగాణ గ్రామీణ సమాజపు అల్లికను నరసింహం ఈ వ్యాసంలో చక్కగా వివరించారు. పల్లెల్లో ప్రస్తుతం కన్పిస్తున్న మార్పుల్ని అందుకు కారణాల్ని హేతుబద్ధంగా విశ్లేషించారు. ఈ వ్యాసాన్ని చదువుతుంటే ఎం.ఎన్.శ్రీనివాస్ వంటి ప్రఖ్యాత సామాజిక శాస్త్ర మేధావులు రచించిన వ్యాసాలు గుర్తుకు వస్తాయి. బహుశా ఈ వ్యాసాన్ని ఇంగ్లీషులోకి అనువదిస్తే అది జాతీయ స్థాయిలోనూ గుర్తింపును పొందవచ్చు.

- డాక్టర్ గుమ్మన్నగారి బాలశ్రీనివాసమూర్తి